ENADU

6 MAY 2020

✤ **యానాం:** ఇతర ప్రాంతాల నుంచి యానాం వచ్చేవారికి వైఎస్ఆర్ చెక్‌పోస్టు వద్దే వైద్య పరీక్షలు చేసి క్వారంటైన్ ఎక్కడ చేయాలన్నది నిర్ణయిస్తామని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా చెప్పారు.

PRAJA SAKTHI

6 MAY 2020

## రమణయ్యకు ఘన నివాళి

**యానాం :** స్వాతంత్ర సమరయోధుడు, యానాం విలీనోద్యమనేత దడాల రమణయ్య వర్ధంతిని పురస్కరించుకుని పలువురు నివాళులర్పించారు. పరిపాలనాధికారి కార్యాలయం ఎదుట గల రమణయ్య విగ్రహానికి ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యానాంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ANDHRA JYOTHI

6 MAY 2020

**యానాం:** యానాం వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో పనిచేస్తున్న 200మంది పారిశుధ్య కార్మికులకు పండ్ల వ్యాపారి కుక్కల వెంకన్నబాబు పండ్లు పంపిణీ చేశారు. వంద మంది నాయీబ్రాహ్మణులకు సంఘం అధ్యక్షుడు పావులూరి డేవిడ్‌రాజు కూరగాయలు పంపిణీ చేశారు. ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్ ఆధ్వర్యంలో జీవనోపాధి కోల్పోయిన పలువురికి కూరగాయలు పంపిణీ చేశారు.

## యానాంలో భద్రత మరింత కట్టుదిట్టం

యానాం, మే 5: కేంద్ర ప్రభుత్వం లాక్‌డౌన్ పొడిగించడంతో యానాంలో భద్రత మరింత కట్టుదిట్టం చేశామని, అంతర్రాష్ట్ర రాకపోకలు పూర్తిగా నిలిపివేశామని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలిపారు. మంగళవారం చెక్‌పోస్టులను తనిఖీ చేసిన ఆయన మాట్లాడుతూ అత్యవసర సేవలకు తప్ప మిగిలిన వాహనాలకు యానాంలోకి అనుమతి లేదన్నారు. ఉదయం ఆరు నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు నిబంధనల మేరకు సడలింపులు ఉంటాయన్నారు. మిగిలిన సమయాల్లో ప్రతి ఒక్కరూ ఇళ్లకే పరిమితం కావాలన్నారు. అనవసరంగా రోడ్లపై తిరిగితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.